ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343.

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 216

విజయవాడ, ఫిబ్రవరి 8, 1974 శుక్రవారం

4 పేజీలు
18 పైసలు

123022

భూతలం మీద రోదసి ధూళి

మాస్కో, ఫిబ్రవరి 7— మన భూమండలం రోదసినుంచి వచ్చే ధూళితో క్రమంగా అధ్వాన్నమవుతున్నది. ఏటా దాదాపు ఇరవై లక్షల టన్నుల రోదసి ధూళి భూమి పై పడ తున్నదిట. అత్యంత సూక్ష్మబిందువైన ఈ ధూళి సాధారణంగా చెదిరిపోయి, ఎగువన ప్రాంతాలలో వున్న శీతలతో కలిసి పోతున్నదిట. అయితే అది కొన్ని ప్రదేశాలలో ఒకరాశిగా రూపొందుతున్నదిట. సముద్రపులోతు ప్రదేశాలలో, పర్వత శిఖరాలలో ఇటీవలి దాఖలాలు కలుగుతున్నవట. కేవ్ మూరిసాయన కొత్తవంద్ద వాడుతనుక లభ్యమైన కొన్ని నమూనాలను పరిశీలిస్తున్నారు.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

పరమూల బలహీనతలు, బద్ధ నపుంసకులు, శీఘ్ర స్కలనములు, ప్రత్యేక వ్యాధులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాత సంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు.

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్ : 74658

సంప్రతించు వేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు
[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

నిక్సన్ విచారణకు న్యాయసంఘానికి అధికారం

అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 7— ప్రెసిడెంట్ నిక్సన్‌ను అభిశంసించే తర్యలో, అంతర్యాంగా ప్రెసిడెంట్‌ను విచారణకు పిలిపించే అధికారాన్ని న్యాయసంఘానికి ఇస్తూ అమెరికా ప్రతినిధుల సభ అత్యధిక మెజారిటీతో నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

వైట్‌హౌస్ పత్రాలను, టేపులనిర్మాణాలను స్వాధీనం చేసుకొనడానికి, నిక్సన్ విచారణకు అవసరమని భావించినవారికి కోర్టుకు హాజరు పరచడానికి న్యాయ సంఘానికి ఈ తీర్మానం ద్వారా అధికారం అధికమవుతుంది.

ఈ తీర్మానాన్ని దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ తీర్మానానికి సభలో సీనియర్ రిపబ్లికన్స్ మద్దతు కూడా వున్నది.

ఫెడరల్ జడ్జికి ప్రెసిడెంట్ నిక్సన్ లేఖ

వైట్ హౌస్ టేప్ రికార్డింగ్‌లలోని సంభాషణలను వెల్లడించడం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా మంచిదికాదని ఫెడరల్ జడ్జికి వ్రాసిన లేఖలో ప్రెసిడెంట్ నిక్సన్ పేర్కొన్నారు.

పదవినుంచి వైదొలగాలని గుజరాత్ ముఖ్యమంత్రికి అల్టిమేటం

లేదా తామే రాజీనామా చేయగలమని నలుగురు మంత్రుల హెచ్చరిక

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 7— నేటినుంచి 48 గంటలలోగా పదవినుంచి వైదొలగాలని, లేదా తామే రాజీనామా చేస్తామని నలుగురు గుజరాత్ మంత్రులు నేడు ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్‌కు అల్టిమేటం ఇచ్చారు.

ఆర్థిక మంత్రి శ్రీ అమూల్ దేశాయ్, న్యాయశాఖ మంత్రి శ్రీ దివ్యకాంత్ నానావతి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అమర్ సింగ్ చౌధురి, ప్రానింగ్ ఉపమంత్రి శ్రీనవీన్ చంద్ర రావాణీ ఈమేరకు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి మంత్రివర్గం రాజీనామాను వెంటనే సమర్పించాలని వీరు కోరారు.

మెమొరాండం ప్రతులను విడుదలచేస్తూ పరోక్ష మంత్రులూ త్వరలో తమలో చేరగలరని డాక్టర్ అమూల్‌దేశాయ్ చెప్పారు.

తమ చర్య గురించి ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తెలియజేసినట్టు ఆయన చెప్పారు.

ప్రతులను కాపీనపత్యు లందరికీ పంపుతామని ఆయన చెప్పారు.

హోమ్, పౌర సరఫరాలు, రెవిన్యూ, విద్యాశాఖల నిర్వహణలో పొరపాట్లవల్ల శ్రీ పటేల్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని మెమొరాండంలో పేర్కొన్నారు.

ప్రజల ఇబ్బందులను గురించి, ఆహార ధాన్యాలు అందరికీ లభించడంలేదని వారు పేర్కొన్నారు.

తమను పదవినుంచి వైదొలగాలనికోరిన నలుగురు మంత్రులు రాజీనామాలు చేయడానికి సిద్ధంగా వుండాలని శ్రీ చిమన్‌భాయ్ పటేల్ సూచించినట్టు తెలుస్తున్నది.

తమ విజ్ఞప్తిపై నిర్ణయం గైకొనగలనని, అయితే, పదవీ విరమణకు సిద్ధంకావాలని ముఖ్యమంత్రి చెప్పినట్టు ఆయనను కలుసుకుని మెమొరాండం సమర్పించిన శ్రీ దివ్యకాంత్ నానావతి చెప్పారు.

గుజరాత్ పరిస్థితి పరిశీలనకు కేంద్ర దూత అహమ్మదాబాద్ రాక

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 7— గుజరాత్‌లో పరిస్థితిని పరిశీలించి విద్యార్థులు, అధికారులమధ్య తిరిగి చర్చలు ప్రారంభించడానికి తోడ్పడే నిమిత్తం కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్ గోఖలే నేటి సాయంత్రం అహమ్మదాబాద్ వచ్చారు.

గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా శ్రీ ఈశ్వరీభాయి పటేల్ ఎన్నికైన నప్పటినుంచి విద్యార్థులకు, యూనివర్సిటీ అధికారులకు మధ్య సర్వంబంధాలు లేవు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తిని పురస్కరించుకొని శ్రీ గోఖలే ఈ పర్యటన జరుపుతున్నారు.

కేంద్ర మంత్రివర్గం రాజీయ వ్యవహారాల ఉపసంఘం గుజరాత్‌లో రాజకీయ పరిస్థితి గురించి నేడు చర్చించింది. శ్రీ గోఖలేను గుజరాత్ సంక్షోభం వల్ల ప్రయోజనాలను గురించి కూడా చర్చించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితుడుగా శ్రీ గోఖలే హాజరైనారు.

శ్రీ గోఖలే వచ్చే శనివారం లేదా ఆదివారంనాడు తిరిగి ఢిల్లీ చేరతారు.

కాంగ్రెసు అధ్యక్షునితో శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ భేటీ

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ అహమ్మదాబాద్ బయలుదేరేముందు నిన్న ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళ్ శర్మను కలుసుకొన్నారు.

బరోడాలో బాష్పవాయు ప్రయోగం

బరోడాలోని లక్ష్మీవిలాస్ ప్రాంతంలో ఒక దుకాణానికి నిప్పుపెట్టిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

"ఆయన చాలా గొప్పశాస్త్రజ్ఞుడు. నిత్యావసర వస్తువుల ధరల అదుపుకు పరిశోధన చేస్తున్నాడు."

సెంట్రల్ బొంబాయిలో ఉద్రిక్త పరిస్థితులు

బొంబాయి, ఫిబ్రవరి 7— నిన్న రాళ్ళు విసిరిన ఘటనలు, పోలీసులచే 56 రౌండ్ల బాష్పవాయు ప్రయోగం అనంతరం నేటి ఉదయం కార్మిక ప్రాంతమైన సెంట్రల్ బొంబాయిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

సాగర్ ఎడమ కాల్వ నిర్మాణంలో అవకతవకలు

పెక్కు లక్షలు దుర్వ్యయం జరిగినట్టు కంట్రోలర్ జనరల్ నివేదికలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— నాగార్జున సాగర్ ఎడమకాలువ నిర్మాణంలో కూడా అనేక లక్షల రూపాయల దుర్వ్యయంతో కూడిన పెక్కు అవకతవకలు జరిగినట్టు భారత కంట్రోలర్, ఆడిటర్ జనరల్ తమ నివేదికలో వెల్లడించారు.

ఇతర పెక్కు నివేదికలతోపాటు దానిని కూడా ప్రభుత్వం మొన్న శాసనసభముందు వుంచినప్పటికీ ఈ అవకతవకలు అన్నదే ఎవరి దృష్టిని ఆకర్షించినట్లులేదు. నేటి ప్రస్తావనకువచ్చిన పేరు లోటుపాటులు ఉదంతం విధానకు మాత్రమే దర్యాప్తు సంఘాన్ని ప్రభుత్వం నియమించింది.

భారత ఆడిటర్ జనరల్ నివేదికలో నాలుగు అంశాలు-అన్నం వదణానికి సమీపాన మునేరు నదిపై అక్విడెక్ట్ నిర్మాణం, వెంకటాయపాలెంవద్ద రాళ్ళను కొనే, కాలవ తవ్వించేపని, శ్రీశైలం ప్రాజెక్టులో 7-10 బ్లాకుల పునాది కార్యక్రమాలు, సాగర్ అనకట్టపై క్రెస్ట్‌గేట్ల ఏర్పాటు, ఈ కార్యక్రమాలపై పెద్దమొత్తంలో అంచనాల మించిన ఖర్చులు గమనింపదగినవి.

మునేరు అక్విడెక్ : ఎడమ కాల్వ మూడవ మైలు దగ్గర మునేరు నదిపై అక్విడెక్ట్ నిర్మాణానికి 70 లక్షల రూపాయల కాంట్రాక్ట్ 1969 జనవరిలో ఒక సంస్థకు ఇచ్చారు.

ఒప్పందం ప్రకారం ఈ పని 36 నెలలలో పూర్తి కావాలి. రెండేండ్ల తరువాత కాంట్రాక్టరు పని ఆపుచేశారు వివిధ వస్తువుల రేట్లు కూలిరేట్లు అధికమైనందున మరికొన్ని ఇతర కారణాలవల్ల కాంట్రాక్టు మొత్తాన్ని హెచ్చించాలని కోరారు.

చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ, కంట్రాక్టర్ కోరిక మన్నించడానికి వీలులేదని, జరిగిన అలస్యానికి బాధ్యతను ప్రభుత్వానికి ఆపాదించే అస్కారంలేదని పొరపాటు కాంట్రాక్టరే నని పేర్కొన్నారు.

చిత్రంగా తిరిగి మూడు రోజుల తరువాత కాంట్రాక్టర్ పట్ల పక్షపాతమేనేదే నని, తుడికాల్వ పనిలో దానిని చేర్చి చూడవచ్చునని తిరిగి చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి వ్రాశారు. రెండు రోజుల అనంతరం ప్రభుత్వం ఈ సిఫార్సులు ఆమోదించి కాంట్రాక్టర్‌కు అదనంగా 16.47 లక్షల రూపాయలు చెల్లించుకునేందుకు అంగీకరించింది.

అన్నమున్న ప్రభుత్వం కేవలం కేడర్ కర్ ప్రభుత్వం మాత్రమేనని గమనించాలి శ్రీ బ్రహ్మానందరెడ్డి సెప్టెంబర్ 15న రాజీనామా చేశారు సెప్టెంబర్ 25న శ్రీ నరసింహారావు నాయకునిగా ఎన్నికై 30 వ తేదీన పదవీ స్వీకారం చేశారు

వెంకటబాబూరావులు డీపకట్ :

ఈ కార్యక్రమం విషయంలో సెప్టెంబర్స్ నిరయింపకంలోనే ప్రభుత్వం చేసిన పొరపాటును కంట్రోలర్ జనరల్ వెల్లడించారు. కొన్ని అంశాలపై ఇప్పుడు కాంట్రాక్టర్లతో చర్చించినట్లయితే 296.21 లక్షల రూపాయల ఒకరికి ఇచ్చిన పని మరొకరికు 211.59 లక్షల రూపాయలకే చేసేవారని. అందువల్ల సుమారు 15 లక్షలు దుర్వ్యయం అయిందని ఆయన పేర్కొన్నారు.

సాగర్ అనకట్టపై క్రెస్ట్‌గేట్ల నిర్మాణంలోకూడా ప్రభుత్వం పొరపాటు వల్ల 3.78 లక్షల రూపాయలు అంచనాకు మించి ఖర్చుచేయడం జరిగిందని ఈ నివేదికలో పేర్కొన్నారు.

సూరత్‌లో పోలీసు కాల్పులు

సూరత్, ఫిబ్రవరి 7— ఇక్కడి పలబజార్ ప్రాంతంలో మూకుమ్మడి దౌర్జన్య దర్యలను అరికట్టడానికి పోలీసులు నేడు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపారు.

ప్రభర్యులు ఒక షాపును లూటీచేశారు. వలసం టెలిఫోన్ స్టాంభాలను పెరికివేశారు. సాయంత్రం అయిదున్నరనుంచి రేపు ఉదయం ఆరు గంటలవరకు సలబర్‌పురా ప్రాంతంలో కర్ఫ్యూ విధించారు.

శ్రీ స్వర్ణ సింగ్ బంగ్లాదేశ్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఫిబ్రవరి 13 నుంచి 16 వ తేదీ వరకు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని తాను ఈ పర్యటన జరుపుతున్నట్టు శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

దేశానికి పెట్రోలు సప్లయిలు సిరంగా లభించేటట్టు చూడడానికి ప్రభుత్వం దీక్ష

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— పెట్రోల్ సప్లయిలు లభ్యమయ్యేటట్టు చూడడానికి ప్రభుత్వం కృతనిశ్చయమైవున్నట్టు నేడు ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ ఉదాటించారు.

పార్లమెంట్ ఆర్థిక వ్యవహారాల సంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, పెట్రోల్ సప్లయిలు సంపాదించడానికి అవసరమైన వనరులను ప్రభుత్వం సమకూర్చుకొంటున్నట్టు శ్రీ చవాన్ తెలియచేశారు.

దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల పట్ల తమ్మిలు వ్యక్తం చేసిన ధియాందోళనలకు ఎట్టి తావు లేదని వ్యక్తంచేస్తూ, మనము కొన్ని క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొనవలసి వున్నదని, అయితే, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్విరామ కృషి జరపగలదని శ్రీ చవాన్ హామీనిచ్చారు.

ప్రభుత్వం అదీనంలో లేని కొన్ని జాతీయ, అంతర్జాతీయ పరిణామాలవల్ల దేశానికి కొన్ని క్లిష్ట సమస్యలు ఎదురైనవని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో పెట్రోల్ కొరత గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తూ దేశం ఇందువల్ల తీవ్రమైన ఒత్తిడికి లోనౌతున్నదనివిదేశాలకు హెచ్చుగాదాన్ని చెల్లించవలసివచ్చినదని అన్నారు.

పరపతి స్తంభన

పరపతి స్తంభనపట్ల ఇటీవల వ్యక్తమైన విమర్శల గురించి ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంకు ప్రభుత్వం విధానానికి అనుగుణంగా వ్యవహరిస్తున్నదని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

కొన్ని రంగాలలో ఋణాలపై విధించిన పరిమితులు అసాధారణంగా కనిపించవచ్చునని, ఈ పరిమితి ఎటివలన కొన్ని ఒడుదుడుకులు ఎర్పడినా సహజమేనని ఆయన చెప్పారు.

అయితే, ఉత్పత్తి, ఎగుమతులపై ఈ పరిమితి నిర్బంధాలు తక్కువగా వుండేటట్టు చూడగలమని ఆయన హామీనిచ్చారు.

జాతీయం చేసిన బ్యాంకులలో అవినీతి

జాతీయంచేసిన బ్యాంకులలో అవినీతి గురించి వచ్చిన ఆరోపణలకు సమాధానమిస్తూ, బ్యాంకులు సక్రమంగా పనిచేసేటట్టు చూడడానికి సకల ప్రయత్నాలు జరుగుతున్నవని శ్రీ చవాన్ ప్రకటించారు.

శ్రీ గుప్తా హెచ్చరిక

శ్రీ భూపేష్‌గుప్తా ప్రభుత్వ ఆర్థిక విధానాలను విమర్శిస్తూ, రానున్న బడ్జెట్‌లో పన్నులు హెచ్చించరాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రస్తుత ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖలు సమర్థమైన చర్యలు తీసికొనలేక పోయాయని ఆయన విమర్శించారు.

శ్రీ బాబూభాయ్‌చినాయ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శచేస్తూ మామూలు బడ్జెట్టుకు బదులు క్రియాత్మకమైన బడ్జెట్టును రూపొందించాలని సూచించారు.

ఫిబ్రవరి 28 బ్రిటన్‌లో ఎన్నికలు

లండన్, ఫిబ్రవరి 7— బ్రిటన్‌లో ఈ నెల 28 వ తేదీ జనరల్ ఎన్నికలు జరుగుతాయని నేడిక్కడ ప్రకటించారు

దేశంలోని పొగుగని కార్మికులు ఆదివారం నుంచి పమ్మె చేయాలని నిర్ణయించడంతో నేడు మంత్రివర్గం సమావేశం జరిగింది. తరువాత ఈ ప్రకటన చేశారు.

పార్లమెంటును రేపు రద్దు చేయనున్నట్టు ప్రధాని హీత్ కార్యాలయం మంచి వేళ విడుదల ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్తగా ఎన్నికైన పార్లమెంటు మార్చి 12 వ తేదీ సమావేశమవుతుంది.

దేశంలో పారిశ్రామిక, ఆర్థిక సంక్షోభం మధ్య ఇప్పుడు ఈ ఎన్నికలు జరుగుతున్నాయి

ప్రభుత్వ అనుకూల పత్రిక అయిన డెయిలీ టెలిగ్రాఫ్ జరిపిన ప్రజాభిప్రాయ సేకరణప్రకారం ఇప్పుడు ఎన్నికలుజరిగితే లేబర్‌పార్టీ 42.5 శాతం కన్సర్వేటివ్ పార్టీకి 39.5 శాతం, లిబరల్స్‌కు 16 శాతం ఓట్లు పోలవుతాయి.

లేబర్‌పార్టీ కార్యవర్గ సమావేశం రేపు జరుగుతుంది.

మధ్యబొంబాయిలో బాష్పవాయుప్రయోగం

బొంబాయి, ఫిబ్రవరి 7— మధ్య బొంబాయిలో డెలిస్లే రోడ్డువద్ద ఒక మిల్లు గేటు వద్ద రాళ్ళుదుర్చిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు నిన్న మూడుసార్లు బాష్పవాయువు ప్రయోగించారు.

రాళ్ళు రువ్విన సందర్భంలో ఇద్దరు స్త్రీలు, ఒక పబ్-ఇన్‌స్పెక్టర్, ఇద్దరు కానిస్టేబిల్స్ గాయపడ్డారు.

రేపర్స్ తినకొనివస్తున్న ఒక ట్రక్కు మిల్లు ఆవరణలో ప్రవేశించకుండా విరోధించడంతో ఈ అల్లరి ప్రారంభమైనది. పోలీసుల రక్షణతో ట్రక్కు మిల్లు ఆవరణలోకి ప్రవేశించినప్పుడు పెద్దఎత్తున రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంలో ఎవరినీ అరెస్టు చేయలేదు

కాంట్రాక్టర్స్‌కు 165 లక్షల అడ్వాన్స్

కంట్రోలర్ జనరల్ నివేదికలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్ర ప్రభుత్వం 1970-72 మధ్యకాలంలో కాంట్రాక్టర్స్‌కు 165 లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా ఇచ్చినందుకు కంట్రోలర్ ఆడిటర్ జనరల్ తమ నివేదికలో ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఎవరి నాపరే కాంట్రాక్టర్ అర్హతను చూసి, ఆతని ఆర్థిక వనరులను, సిత్తాను చూసి, అందనికి ఏపని అయినా అప్పగించుకోవాలని తప్పు అడ్వాన్స్ చెల్లించడం పరిపాటైనదని ఈ నివేదికలో పేర్కొన్నారు.

1970-71 లో 1971-72 లో మొత్తం ఎనిమిదివందల కాంట్రాక్టర్స్ 165 లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా ఇస్తే దానిలో 55 లక్షల రూపాయలు మొగుడు కాంట్రాక్టర్సు వడ్డీ కూడా లేకుండా ఇచ్చిన ఉదంతాన్ని ఈ నివేదిక వెల్లడిచేసింది.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 7— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ విమానంలో తిరుపతి బయలుదేరి వెళుతున్నారు. రేపు ఆయన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఒక పదస్సును ప్రారంభిస్తారు. తరువాత 9-45 గంటలకు శ్రీల కళాశాలలో ఒక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు

11 గంటలకు భారత వ్యవసాయ విశ్వవిద్యాలయాల పదమును ప్రారంభించి, అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారు

తొమ్మిదవ తేదీన విజయవాడ మంచికాలలో సంగంజాగర్లమూడి వెళతారు. అక్కడ పాలపొడి ఫ్యాక్టరీ శంకుస్థాపనోత్సవంలో పాల్గొంటారు తిరిగి విజయవాడ వచ్చి మధ్యాహ్నం పోలీస్ క్లబ్‌ను ప్రారంభిస్తారు.

అనంతరం నడిగూడెం వెళ్ళి గ్రామీణులకు ఉపన్యాసం చేస్తారు. రాత్రికి జగ్గయ్యపేట బహిరంగసభలో ప్రసంగించిన అనంతరం విజయవాడ వెళతారు

మరుసటిరోజు ఉదయం పెడనలో సామర్లకోట వెళ్ళి, అక్కడినుంచి కాకినాడకు కారులో వెళతారు అక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని ప్రారంభించి, యానాంవెళ్ళి, తిరిగి రాత్రికి కాకినాడ చేరుకుంటారు 11 వ తేదీన కాకినాడనుంచి పామర్లకోట వచ్చి రైలులో 12 వ తేదీన ఉదయానికి సికింద్రాబాద్ చేరుకుంటారు

శ్రీ పి. జనిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనిరెడ్డి ఫిబ్రవరి 10 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి కర్నూలు వెళతారు తిరిగి అదే రాత్రి హైదరాబాద్ చేరుకుంటారు

గార్సియా దీవిలో నౌకాస్థావరం ప్రతిపాదనపట్ల ఇండియా ఆందోళన

—ప్రధాని ప్రకటన

తిరువనంతపురం, ఫిబ్రవరి 7— హిందూమహాసముద్రంలోని గార్సియా దీవిని కీలకమైన నౌకాస్థావరంగా మార్చాలన్న ప్రతిపాదనపట్ల ఇండియా ఆందోళన చెందుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు

భూమధ్య యుద్ధ లోని వివిధ ప్రాంతాలలో ప్రవేశించిన బహిరంగ సభలలో మాట్లాడుతూ హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలని ఇండియా అభిప్రాయపడుతున్నట్టు చెప్పారు

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అణ్వస్త్ర స్థావరాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదన దూరాలోచన ఉద్దేశాలతో కూడినదని, అది భద్రతకు ప్రమాదకారి అని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు

దేశీయ విదేశీయ ప్రమాణాలను ఎదుర్కొనడానికి ప్రజలు సమైక్యంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు

కులం మతం పేరుతో దౌర్జన్య కర్యలు, కొట్లాటలు అంతరంగిక ప్రమాదాలని, దీని వల్ల దేశం బలహీనపడగలదని ఆమె అన్నారు

బాలియాలో లక్ష మంది ప్రజలు హాజరైన బహిరంగ సభలో విదేశ ప్రమాదాలను గురించి చెబుతూ పొరుగుదేశాలు కొన్ని పెద్ద మొత్తంలో ఆయుధాలను సేకరించడం హిందూ మహాసముద్రంలో అణ్వస్త్ర స్థావరాన్ని నెలకొల్పడానికి యోచించడం ఇవి కర్యల వివరించారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగిస్తామని హిందూ మహాసముద్రాన్ని అణ్వస్త్ర రహిత మండలంగా చేయాలని ఇండియా ఎల్లప్పుడూ కోరుతున్నదని ప్రధాని తెలియజేశారు.

ఎస్ ఎస్ పి., సోషలిస్టు కార్యకర్తలు కాంగ్రెసులో చేరిక

పోయరిపెవార్డ్, సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘాలకు చెందిన రెండువేల మంది కార్యకర్తలు నేడు కాంగ్రెసులో చేరారు. వీరంతా అనంతపూర్ జిల్లాకు చెందినవారు.

ప్రతిపక్షాల వెబ్రిపట్టు ప్రధాని ఇందిర విమర్శ

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో హామీలు తమ ఓటింగ్ హక్కు వినియోగించుముందు నిరోధించడానికి కొన్ని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని, ఇటీవల ఇందిరా గాంధి చెప్పారు.

అటి ప్రభుత్వాలను పడుచేయడానికి తగు ఏర్పాట్లు చేయగలరని అమె చెప్పారు.

అట్టి చర్యల వివరంలో ప్రజలు అప్రమత్తంగా మెలగాలని అమె కోరారు.

తన వార్తి పనాల గురించి ప్రస్తావిస్తూ ఈ విధానాలు పెక్కు పరీక్షలకు నిలిచాయని అన్నారు. ఈ విధానాలు పెక్కు సవాలు

ఎరువుల వ్యవహారాల నిర్వహణకు ప్రత్యేక సెల్

నెలకొల్పాలని సహకార మార్కెటింగ్ సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. జగపతిరావు సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 7— ఎరువుల సేకరణ, నిల్వలు, రవాణా, పంపిణీ వ్యవహారాలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. జగపతిరావు నేడు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదా వందకోట్ల విలువైన వివిధరకాల ఎరువులు ఆదుమంది ఎనిమిది లక్షల టన్నుల మేరకు ఉపయోగిస్తున్నదని శ్రీ రావు తెలిపారు.

కనుక ఎరువులకు సంబంధించిన వ్యవహారాలు చూడడం ఏకోటర ఎజన్సీకి శక్తికి మించిన పని అని ఆయన అన్నారు.

ఎరువుల వ్యవహారాలను చూడడంలో సహకార సంస్థలు విజయవంతంగా పని చేయలేకపోయిన విషయాన్ని శ్రీ రావు అంగీకరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంస్థలను ప్రధాన కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయన్నారు.

ఎరువుల సంబంధిత వ్యవహారాలు కొనసాగిస్తున్న కార్యాలయాల్లో ఎన్నాల్లు రైతులలో గందరగోళం సృష్టించాయని ఆయన ఆవేదన పడారు.

బిజినెస్ తమ సర్వీస్ ప్రాంతాలకు కొత్త శాఖలను పద్ధతి ఎరువుల వ్యవహారాలకు అవసరమని శ్రీ రావు అన్నారు.

దేవలప్‌మెంట్ కమిషనర్ ఆధ్వర్యం క్రింద ఎరువుల వ్యవహారాలు చూసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పరచి, దానిలో మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, వ్యవసాయ శాఖ డైరెక్టరు, వ్యవసాయ, ఆర్థిక శాఖ కార్యదర్శులు, సహకార సంఘాల రిజిస్ట్రార్లను సభ్యులుగా వుండాలని శ్రీ రావు సూచించారు.

హైకోర్టులో మెడికల్ విద్యార్థుల రిట్ పిటిషన్

తమ ఎడ్మిషన్ల రద్దు ఉత్తర్వును సవాలుచేస్తూ

("ఆంధ్రజ్యోతి" లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— గుంటూరు విశాఖ మెడికల్ కాలేజీలలో ఎం.బి.బి.ఎస్. కోర్సు మొదటి సంవత్సరం కోర్సులో తమ ఎడ్మిషన్లు రద్దుచేస్తూ జనవరి 24 వ తేదీన ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ 19 మంది విద్యార్థులు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. కొండయ్య నేడు అనుమతించారు.

హైకోర్టు డివిజన్ బెంచి ఎదుట ఫిబ్రవరి 18 న రిట్ పిటిషన్ ఫైనల్ హియరింగ్ మీద తుది న్యాయమూర్తి ఆదేశించారు.

1973 జూన్‌లో పిటిషనర్లను వైద్య కళాశాలలో చేర్చుకున్నారు. వారిఎడ్మిషన్లను ఎందుకు రద్దు చేయకూడదో తెలుపవలసిందని కోరుతూ రాష్ట్ర జనవరి నెలవ తేదీన ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

కువైట్‌లో నలుగురు జాపనీస్ దౌత్యోద్యోగుల విడుదల

—సాయుధ దుండగులచే

కువైట్, ఫిబ్రవరి 7— జపాన్ దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురిని నేటి ఉదయం విడుదల చేశారు.

విడుదలైన వారిలో ఒక పురుషుడు, ఒక మహిళ వున్నారు. వీరిద్దరూ అరబ్‌లు.

జపాన్ విదేశాంగ కార్యాలయం ప్రకటన

కువైట్‌లో అత్యవసరంగా ఒక బ్యూరో నెలకొల్పడానికి ఇరాన్‌లోని తమ రాయబారి కీసారిబుమి కువైట్ పంపినట్లు టోక్యోలో జాపనీస్ విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

జాపనీస్ దౌత్య సిబ్బందిని గెరిల్లాలు నిర్బంధంలో వుంచినందువల్ల ఈ అత్యవసర బ్యూరోను ఏర్పాటు చేస్తున్నారు.

కువైట్ నుంచి ఎ. పి. వార్తా సంస్థ ఇలా తెలియజేస్తున్నది :

గెరిల్లాలు నిర్బంధించిన జపాన్ దౌత్య కార్యాలయం సిబ్బందిలో ముగ్గురు మహిళా ఉద్యోగులను ఒక పురుషుని నేడు విడుదల చేశారు.

అముగురు మహిళలు చాలా ఆలసటగా కనిపించారు. కాని ఎవరినీ భాధించలేదు.

గెరిల్లాలు విడుదల చేసిన నాల్గవ వ్యక్తి పేరు గోమాసయ్యద్ అలీ, అతను ఉత్తర పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తి అని తెలుస్తున్నది.

జపానీస్ విమానం సింగపూర్ రాక

సింగపూర్, ఫిబ్రవరి 7— నలుగురు గెరిల్లాలను, వారి ఆధీనంలోవున్న ముగ్గురు నిర్బంధితులను ఒక అరబ్ దేశానికి తీసుకొని వెళ్ళడానికి జపాన్ విమానం ఒకటి నేడు సింగపూర్ చేరుకుంది.

కువైట్‌లోని జాపనీస్ దౌత్య కార్యాలయాన్ని స్వాధీనంచేసుకొన్న నాయకత్వ దుండగులు తమ మిత్రుల కొరకు విమానాన్ని పంపకపోతే జపాన్ దౌత్యోద్యో

1974 ఫిబ్రవరి 8 శుక్రవారం	1974 ఫిబ్రవరి 9 శనివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బ॥ విదియ: రా॥ 1-05 మఘ: రా॥ 1-43 వర్జ్యం: రా॥ 9-21 నుంచి 10-53 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బహుళ తదియ: రా॥ 11-39 వర్జ్యం: రా॥ 7-33 నుంచి 9-06 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

హిందూ మహాసముద్రం

ఎక్కడి అమెరికా, ఎక్కడి హిందూ మహాసముద్రం? అమెరికా తనరక్షణకు ఎక్కడో హిందూ మహాసముద్రంలో నౌకా, వి మాన స్థావరాన్ని నెలకొల్పుకోవలసిన అవసరం ఏమిటి?

ఇది చాలా ఆశ్చర్యంగానే కనిపిస్తుంది కాని, ఇప్పుడు జరుగుతున్నది ఇదే. హిందూమహాసముద్రంలో ఇండియాకు వెయ్యి మైళ్ళు దక్షిణంగా డీగో గార్షియా అనే చిన్న దీవి వున్నది. అది బ్రిటన్‌కు చెందిన దీవి. దానిలో ఇప్పటికే అమెరికాకు కొన్ని సౌకర్యాలు—హిందూ మహాసముద్రంలో తిరుగాడే తన యుద్ధ నౌకలతో, పోలారిస్ జలాంతర్గాములతో కమ్యూనికేషన్ సౌకర్యాలు—వున్నాయి. ఇవి చాలక ఇప్పుడు ఆ దీవిలో తన శాశ్వత నౌకా, విమాన స్థావరాన్ని నెలకొల్పుకొనాలని అమెరికా సంకల్పించింది. ఇందుకు అమెరికాను బ్రిటన్ అనుమతించింది.

ఇటువంటి ఒప్పందం జరుగబోతున్నట్టు కొంతకాలంగా వార్తలు వినవస్తూనే వున్నాయి. ఇది అనుచితమని ఇండియా, శ్రీలంక, టాంజానియా, కీన్యా మొదలైన హిందూ మహాసముద్రపు దేశాలు వ్యతిరేకిస్తూనే వున్నాయి అయినా, వాటి వ్యతిరేకతను బ్రిటన్, అమెరికాలు లెక్కచేయడం లేదు.

బ్రిటన్‌కుగాని, అమెరికాకుగాని హిందూ మహాసముద్రంలో భారీ ఎత్తున స్థావరం, లేదా స్థావరాలు వుండవలసిన అవసరం ఏమిటి? తన వాణిజ్య మార్గాల రక్షణకు ఇటువంటి ఏర్పాట్లు అవసరమని బ్రిటన్ చెబుతున్నది. కాగా, ఆసియాలో తమ ప్రయోజనాల రక్షణకు శాశ్వత స్థావరం అవసరమని అమెరికా చెబుతున్నది. ఈ అవసరాల పేరు చెప్పి అమెరికా తన యుద్ధ విమానాలకు, పోలారిస్ జలాంతర్గాములకు, డిస్ట్రాయర్లకు, అణ్వాయుధాలకు డీగో గార్షియా దీవిని స్థావరంగా చేసుకోవున్నది.

ఇదే విధమైన అవసరాలు సోవియెట్ యూనియన్‌కు కూడా వుండకపోవు. వాటి పేరు చెప్పి రష్యా కూడా హిందూమహాసముద్రంలో ఇప్పుడు కొద్దిగా మాత్రమే వున్న తన యుద్ధ నౌకలు మొదలైనవాటిని మరింతగా పెంచుకొనడానికి ప్రయత్నించవచ్చు. అప్పుడు ఇంతవరకు ప్రశాంతంగావున్న హిందూ మహాసముద్రప్రాంతం అగ్ర రాజ్యాల స్పర్ధలకు నిలయమైపోదా?

నిజానికి, రష్యా ఈ విధంగా చేయవచ్చుననే బ్రిటన్, అమెరికాలు శాశ్వత సైనిక స్థావరం విషయమై ఒప్పందానికి నిశ్చయించినట్లు కనబడుతున్నది. పశ్చిమాసియాలో శాంతి సాధన ఫలితంగా సూయెజ్ కాల్వను తిరిగి ప్రారంభించడం జరిగితే, రష్యా కు హిందూ మహాసముద్రంలోనికి దగ్గరదారి ఏర్పడుతుంది. అప్పుడది పెద్దయెత్తున తన నౌకాదళాన్ని హిందూమహాసముద్ర ప్రాంతంలోనికి దింపడానికి అవకాశం కలుగుతుంది. దానికి ముందే తాము జాగ్రత్తపడడం బ్రిటన్, అమెరికాల లక్ష్యమైవుండాలి.

ఇది ఇండియా, శ్రీలంక, తదితర హిందూమహాసముద్ర దేశాలకు నిస్సందేహంగా ఆందోళనకర విషయం. ఇప్పటివరకు రెండు అగ్రరాజ్యాల స్పర్ధలు యూరప్ కు మాత్రమే పరిమితమైవున్నాయి. ఇకపై అవి ఆసియాకు కూడా వ్యాపించడం. ముఖ్యంగా ఆసియాలో వాటి అణ్వస్త్ర స్థావరాలు ఏర్పడడం జరిగితే అది కలవరపడదగిన విషయమే. అందువల్లనే, హిందూమహాసముద్రాన్ని అగ్రరాజ్యాల స్పర్ధలకు దూరంగా, శాంతిమండలంగా వుంచాలని ఆ ప్రాంత రాజ్యాలు కోరుతున్నాయి.

ఈ విషయంలో ఇండియా అందోళనను మొన్న విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు. ఈ సమస్యను ఆసీన రాజ్యాల సదస్సులో లేదనే తగలబడని ఆయన ప్రకటించారు. ఇంగ్లీషారు, బర్మారాజ్య సమితితో సహా పీలైనన్ని విధాలుగా ప్రపంచాభిప్రాయాన్ని సమీకరించి రష్యా ప్రయత్నాలను విరమింపచేసేటట్టు అగ్రరాజ్యాలపై ఒత్తిడి తేవలసివున్నది.

మూడు ఉక్కు ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం

జమ్‌షెడ్‌పూర్ కర్మాగారంలో ఉత్పత్తి స్తంభన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— జమ్‌షెడ్‌పూర్ టాటా ఇనుము ఉక్కు ఫ్యాక్టరీలో ఉత్పత్తి నిలిచిపోయింది. బొగ్గు కొరత సరఫరాలు లేకపోతే దుర్గాపూర్, బిలాయ్ ఫ్యాక్టరీలకు ఇదే గతి పడుతుంది.

బుధవారం నాయంత్రం పరిస్థితి ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ వదూద్‌ఖాన్ జమ్‌షెడ్‌పూర్‌కు, ఇతర కర్మాగారాలకు బొగ్గు సరఫరా త్వరగా జరిగేటట్టు ఏర్పాట్లు చేయడానికి ఢిల్లీ, కలకత్తా బయలుదేరి వెళ్ళారు.

బిలాయ్‌నుంచి అందిన వార్తలనుబట్టి అక్కడ "కోక్" 10 వేల టన్నులమాత్రమే వున్నదని, ఇది ఒకటిన్నర రోజు మాత్రం సరిపోతుందని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీలో నాలుగు బ్లాస్ట్‌ఫర్నేసులు, మూడు హెర్త్ ఫర్నేసులు ఇప్పటికే మూసివేశారు.

అగ్నేయ, తూర్పు రైల్వేలలో వ్యాగన్ల కొరతవల్ల కోక్ రవాణా పగటికి సగం తగ్గిందని ఈ వార్తలవల్ల తెలుస్తున్నది. దుర్గాపూర్‌లో 24 గంటలకు సరిపోను మాత్రమే కోక్ నిల్వలు వున్నాయి.

"ఇస్లామిక్ సభలో బంగ్లాదేశ్ పాల్గొనదు"

ఢాకా విదేశాంగ మంత్రి స్పష్టీకరణ

ఢాకా, ఫిబ్రవరి 6—లాహోర్‌లో ఫిబ్రవరి 22వ తేదీ రెండవ ఇస్లామిక్ శిఖరాగ్ర సభలో తమ దేశం పాల్గొనే అవకాశం లేదని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ పేర్కొన్నారు.

అల్జీర్స్‌కు బయలుదేరి వెళ్ళేముందు విలేకరులతో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించకుండా ఈ సభలో పాల్గొనే రాదన్నది బంగ్లాదేశ్ వైఖరి అని ఆయన అన్నారు.

ఇస్లామిక్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శికి తమ వైఖరిని దవరపరచినట్టు ఆయన చెప్పారు.

సెక్రటేరియట్ కార్యదర్శి హసన్ టూహామీ నేడు ఢిల్లీకి, ఇస్లామాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

తన కార్యక్రమాన్ని మార్చుకొని ఢిల్లీ వెళుతున్నట్టు ఆయన చెప్పారు.

పొగాకు కంపెనీల వ్యవహారాలు

పర్యవేక్షకాధికారిని నియమించగలమని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 6—ఉద్యోగులకు వేతన సంఘం విపర్యయాలకు అనుగుణంగా బొగాకు కంపెనీలు జీతాలు ఇచ్చేటట్టు చూడడానికి పెద్దకంపెనీలు అవలంబిస్తున్న విధానాలను అనుసరించకుండా నివారించడానికి వెంటనే ఒక అధికారిని నియమించగలమని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు చెప్పారు.

రాష్ట్ర శాసనసభలో గత వారం జరిగిన చర్చ దృష్ట్యా ముఖ్యమంత్రి ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. కొంతమంది లెజిస్లేటర్లు, కంపెనీల ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో ఎలుపరి వాదనలు విన్న తరువాత పరిశ్రమకు, ఉద్యోగులకు రెండువైపులా గైకొనగలనని ఆయన చెప్పారు.

ఆబ్కారి (సవరణ) బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— రాష్ట్ర శాసనసభ లోగడ ఆమోదించిన ఆబ్కారి (సవరణ) బిల్లును నిన్న శాసనమండలి కూడా ఆమోదించింది.

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి బిల్లును ప్రతిపాదించారు.

పరిశ్రమలకు ఇక ముందు డీనేచర్డ్ స్పిరిట్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు.

సింగరేణి గనులలో 5.07 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 6— రక్షణ నెలలో సింగరేణి గనులపద్ద 5.07 లక్షల టన్నుల బొగ్గు తయారుచేశారని, ఇంతవరకు ఒకనెలలో ఇంత ఎక్కువ ఉత్పత్తి కాలేదని అధికార సమాచారం తెలుస్తున్నది.

డిసెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 4.85 లక్షల టన్నులు.

కలకత్తాలో తూర్పు జర్మనీ దౌత్యోద్యోగి మరణం

కలకత్తా, ఫిబ్రవరి 6— తూర్పుజర్మనీ చైనా కాన్సుల్ జిమ్మర్ ఏరోడ్డులోని తమ నివాస గృహంలో మరణించివుండగా కనుగొన్నారు.

పోలీస్ డిప్యూటీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి వెళ్ళేటప్పటికి జిమ్మర్ కిందకర్రపు మడుగులో పడివున్నాడు.

మేడమీదనుంచి పడడంవల్ల ఈయన మరణించి వుండవచ్చునని ప్రాథమిక విచారణనుబట్టి భావిస్తున్నారు.

రేడియో ప్రసారాలకు అంతరాయం

జనసంఘ్ నాయకుని బెదరింపు

లక్నో, ఫిబ్రవరి 6— ఆలిండియా రేడియో ప్రసారాలను ఏ క్షణాన అయినా నిలిపివేయకుండా చేయగల నిధిలో తమ పార్టీ వున్నదని జనసంఘ్ విద్యాహక కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ చెప్పారు.

ప్రధాని ద్వారాగాని, ముఖ్యమంత్రి ద్వారాగాని కాంగ్రెస్‌పార్టీ ప్రచారాన్ని ఆలిండియా రేడియో ప్రసారాన్నే తమ పార్టీ అట్టి ప్రసారాలను నిరోధిస్తుందని ఆయన విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాలకు 50 కోట్లు ఋణం

భద్రాచలం, ఫిబ్రవరి 6— ఆంధ్రప్రదేశ్ సహకార గృహనిర్మాణ సంఘం, సహాఖ్య, అయిదవ ప్రణాళికలో గృహనిర్మాణాల నిమిత్తం ఎల్ ఐ సి నుంచి 50 కోట్ల రూపాయలు ఋణం స్వీకరించడానికి సంకల్పించిందని సహాఖ్య చైర్మన్ శ్రీ చంద్రశేఖరంనాయుడు చెప్పారు.

ఖమ్మం జిల్లాలో ఎల్.జి.ఓ.లు, టీచర్లు, గ్రామాభివృద్ధి అధికారులు, జర్నలిస్టులు తక్కువ ఆదాయం వచ్చే వర్గాలవారి గృహనిర్మాణ కల్పించడానికి 170లక్షల రూపాయల పథకాన్ని జిల్లా కలెక్టరు రూపొందించినట్టు ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విచారణ

అజీజ్ అహమ్మద్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— 195 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విచారణను అడిగదు ప్రాసిక్యూట్స్‌ను కలయమించినట్టు బంగ్లాదేశ్ న్యాయశాఖ మంత్రివర్గం ప్రకటనను ఇండియా దృష్టికి తీసుకొనివెళ్ళాలనని పాకిస్తాన్ రక్షణ మంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్ నిన్న సెనెట్‌లో చెప్పారు.

ఢిల్లీ ఒప్పందం క్రింద విచ్ఛలవిడిగా జరిగిపోయిన యుద్ధ ఖైదీల విచారణ జరగనందా వుండాలనికి బంగ్లాదేశ్ అంగీకరించినట్టు ఒక సాధారణ తీర్మానానికి సమాధానమిస్తూ అజీజ్ అహమ్మద్ చెప్పారు. ఈ సమస్యను పరిష్కారమయ్యేవరకు ఈ 195 మంది ఖైదీలు ఇండియాలోనే వుండాలని ఢిల్లీ ఒప్పందం నిర్దేశించినట్టు ఆయన వివరించారు.

కేరళలో తెగుళ్ళవల్ల నష్టపడిన రైతులకు రేషన్ సప్లయిని విస్తరించేయనున్నట్టు అహారమంత్రి ప్రకటించారు.

ఆరబ్ దేశాలకు కిసింజర్ హెచ్చరిక

అమెరికాకు పెట్రోల్ సరఫరా నిషేధంపై

వాషింగ్టన్, ఫిబ్రవరి 7— ఆరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణకు చర్యలు తీసుకొనకపోతే అమెరికాకు పెట్రోల్ సరఫరా నిషేధాన్ని తొలగించని ఎడలో దాన్ని తాను "డ్రాస్టిక్" గా పరిగణింతగలమని విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింజర్ నిన్న హెచ్చరించారు.

వర్గీకూపిటియాలో శాంతి సాధనకు అమెరికా కృషిచేసిన దృష్ట్యా అ మె రి కా కు పెట్రోల్ సరఫరాను నిషేధాన్ని కొనసాగించడం సమంజసంకాదని ఆయన అన్నారు.

ఆ నిషేధాన్ని తొలగించకపోతే అమెరికా దౌత్యనీతిలో మార్పుతప్పదని ఆయన అన్నారు. అయితే ఆ మార్పు ఏమిటో వివరించడానికి ఆయన నిరాకరించారు.

హార్వర్డు, యాలె, బ్రిస్టల్ కళాశాలల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ డాక్టర్ కిసింజర్ పై విధంగా చెప్పారు.

ఆరు నెలలలో సూయెజ్ కాల్వలో తిరిగి రాకపోకలు

కయిరో, ఫిబ్రవరి 7— ఆరు నెలలలో సూయెజ్ కాల్వను పూర్తిగా తెరవాలని ఈజిప్షియన్ మంత్రివర్గం నిర్ణయించినట్టు అధికార వార్తల అల్ అహ్రామ్ పత్రిక నిన్న వెల్లడించింది.

1967 ఆరబ్—ఇజ్రాయెల్ యుద్ధ కాలం నుంచి ఈ కాల్వను మూసివేశారు.

జోర్డాన్ సైన్యం జీతాల హెచ్చింపు

దీమాన్, ఫిబ్రవరి 7— బేడీస్ సైనికులు నాలుగోజుల తిరుగుబాటును అణచివేసే కృషిలో భాగంగా జోర్డాన్‌రాజు హుసేన్ సైన్యం జీతాల స్కేళ్ళను పెంచింది.

జోర్డాన్ రాజధానికి ఉత్తరంగా 24 కిలోమీటర్ల దూరంలోవున్న జెరాష్ పట్టణంలో ప్రభుత్వం ఒక బ్లాకౌట్ చేసింది.

ఉద్యోగులు, సాయుధ దళాలు, అంతరంగిక భద్రతా పోలీసులకు కొత్త స్కేల్స్ ప్రకటించడానికి అధికారమిస్తూ హుసేన్ రాజు ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు.

మైకాగని కార్మికులు, సిబ్బందికి కనీస వేతనాలు

ప్రభుత్వంచే ఉత్తర్వుల జారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్రంలోని మైకా గనులలో పని చేస్తున్న కార్మికులకు, తదితర సిబ్బందికి కనీస వేతనాలు నిర్ణయిస్తూ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

గనులలో పని చేస్తున్న 53 రకాల ఉద్యోగులకు ఇవి వర్తిస్తాయి.

కనీస దినవేతనం 2.80 నుంచి 5.15 పైసలు. నెల వేతనం 84 నుంచి 154-50 రూపాయలు వుంటుంది.

అది విధంగా మైకాగనులలోగాని, కర్మాగారాలలోగాని నెలవారీగా వేతనాలు తీసుకొనేవారిలో ఆఫీసు బాయికు కనీస వేతనం 60-50 పైసలు కాగా చేనేజరుకు 400 రూపాయలు వుంటుంది.

నైపుణ్యంలేని ప్రతి కార్మికుడికి, నెలకు కనీసం 90 50 పైసలు చెల్లించడం జరుగుతుంది.

చిన్న పిల్లలకు, పెద్దవాళ్ళకు చెల్లించే వేతనంలో 75 శాతం చెల్లిస్తారు. స్త్రీలకు పురుషులతో సమానమైన వేతనం లభిస్తుంది.

శాతవాహన కళాశాల మూసివేత

విజయవాడ, ఫిబ్రవరి 7— స్థానిక శాతవాహన కళాశాలను శాశ్వతంగా మూసివేసినట్టు నేడు కాలేజి ప్రిన్సిపాల్ ప్రకటించారు.

కడచిన రెండు రోజులుగా విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

తిరుపతి విద్యార్థుల సమ్మె

తిరుపతి, ఫిబ్రవరి 7— నేడిక్కడ, పరిసర మధ్యఒకరోజు బస్సులు నిలిపివేయడంతో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు జీతాల సవరణ, ఫ్యాక్టరీ కార్మికుల సమ్మెకు సంఘీభావం చేసే సమస్య గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మేనన్ తెలియజేశారు.

1.5 కోట్లతో విశాఖలో చేపల నిల్వ కేంద్రం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7 — రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ 1.5 కోట్ల వ్యయంతో ఇక్కడ చేపల నిల్వల కేంద్రం ఫ్యాక్టరీ నెలకొల్పాలని యోచిస్తున్నట్టు కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ జి. ప్రభాకరరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఇక్కడి పెద్దమొత్తంలో రొయ్యలు లభిస్తున్నప్పటికీ, రీతిలీకరణ సౌకర్యాలు లేవు కనుకనే వాటిని కొచ్చిన్, మద్రాస్ తరలించవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతం లభిస్తున్న సౌకర్యాలనుగురించి పరిశీలించేందుకు రాష్ట్ర మంత్రి శ్రీ రెడ్డి కొన్ని రొయ్యలు పట్టే పంపులను సందర్శించారు.

రాష్ట్రంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి గాను విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా స్వతంత్ర ప్రతిపత్తిగల ఫిషరీస్ కార్పొరేషన్ నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ ఎత్తికలవారితో మాట్లాడుతూ, బస్‌స్టాండులు, కోల్డ్‌స్టోరేజి ఫ్రీజింగ్ ప్లాంటులు, రవాణా వాహనాలు స్వాధీనం చేసుకొని, కొత్త జోనులను నెలకొల్పడమే ఉద్యోగులని ఆయన అన్నారు.

కాకినాడలోని పడవల తయారీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకుని దాని ఉత్పత్తి శక్తి పెంచే ఉద్దేశ్యం కూడా వుందని ఆయన చెప్పారు.

ఆరబ్ లీగ్ ఆఫీసులో పాలస్తీనా విద్యార్థుల బైఠాయింపు

రెండవరోజు కూడా కొనసాగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఆరబ్ లీగ్ కార్యాలయాన్ని నిన్న ఆక్రమించిన పాలస్తీనా విద్యార్థులు నేడు రెండవరోజు కూడా ఆ కార్యాలయం ఆవరణలోనే బైఠాయించారు.

ఆరబ్ లీగ్ చీఫ్ ఇబ్రహీం సుక్రల్లా ద్వారా ఆరబ్ రాజ్యాలకు ఒక మెమొరాండం సమర్పించగలమని అక్కడ బైఠాయించిన ఒక విద్యార్థి చెప్పారు.

ఈ విషయమై సుక్రల్లాను అడుగగా విద్యార్థుల కోర్కెలను లిఖితపూర్వకంగా తీసుకొనడానికి తాను నిరాకరిస్తున్నానని "వాటిని తగు అధికారులకు సంపగలను"ని చెప్పారు.

గుజరాత్ పరిపాలనా వ్యవస్థ పరిశీలన

ప్రధాని ఇందిర హామీ

జేస్‌పూర్, ఫిబ్రవరి 6— గుజరాత్‌లో ప్రశాంత పరిస్థితి ఏర్పడిన తరువాత పరిపాలన, వ్యవసాయం, రాజకీయ వ్యవహారాలను గురించి పరిశీలించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ విభేదాలు, చీలికలు పనికిరావని సమష్టి ఆలోచన ద్వారా పరిష్కారం కనుగొనాలని, ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో రెండు వేలమంది చేరిక

సాయిబిరి (ఉ.ప్ర.) ఫిబ్రవరి 7— అజాంఘర్ జిల్లాకు చెందిన ఎస్.ఎస్.పి ఎస్.పి జనసంఘ్ పక్షాలకు రెండు వేల మంది నేడు తమ తమ పార్టీలను వదలి కాంగ్రెస్‌లో చేరారు.

ఈ సందర్భం ప్రధాన మంత్రి ప్రసంగించిన ఒక బహిరంగసభలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ విషయం ప్రకటించారు.

దారెస్సలామ్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

దారెస్సలామ్, ఫిబ్రవరి 7— హిందూ మహాసముద్రంలో అమెరికన్ యుద్ధ నౌకల ఉనికి పట్ల నిరసన ప్రకటిస్తూ రెండు వేల మందికి పైగా యువకులు మొన్న ఇక్కడ అమెరికన్ ఎంబసీ వద్ద ప్రదర్శన జరిపారు. వాలక వర్ణమైన టాంగిస్ నేషనల్ యూనియన్ యువజన విభాగం ఆధ్వర్యాన ఈ ప్రదర్శనలు జరిగాయి.

ఇంటర్మీడియెట్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

వచ్చే 12 వ తేదీన ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటుచేసినట్టు శ్రీ మండలి వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 6— ఇంటర్మీడియెట్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయిలో వచ్చే 12 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేటి రాత్రి ఇక్కడ వెల్లడించారు.

ఈ సమావేశంలో ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి, విద్యా శాఖ డైరెక్టరు, అకడమిక్ కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా రాష్ట్ర విద్యామంత్రి తనను కలుసుకొన్న విద్యార్థులను కోరారు.

మొత్తం సమస్యను సమగ్రంగా పరిశీలించి, సమస్యల పరిష్కారాలు గైకొనడం జరగగలదని మంత్రి హామీ నిచ్చారు.

విద్యార్థుల సాధకబాధకాలను సాధ్యమైనంతలో ప్రభుత్వం పరిశీలించగలదని, పరిష్కరించడం కష్టమయినంత కిష్టమైన సమస్యలపాలి విద్యామంత్రి వివరించారు.

ఇంటర్మీడియెట్ బోర్డు ప్రకటన చేయాలని సదస్సు కోరింది. ఇట్టి ప్రకటన సకాలంలో రాకపోతే విద్యార్థులు ప్రత్యక్షచర్యకు ఉపక్రమించవలసి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఎస్ ఆర్ ఆర్. పి. వి. ఆర్. కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

కార్యాచరణ సమితికి ఈ దిగువవారు ఎన్నికయ్యారు. శ్రీ ఎం. ఎస్. ఆర్. రెడ్డి, ఉపాధ్యాయుడు. సి హెచ్. సుబ్బయ్య, గాంధి. ఎస్. హనుమంతరావు. కె. ఎస్. రాజు, కె. సత్యనారాయణ, సురేంద్ర, ఎబ్ ఎతి ప్రకాష్, ఎ. నాగేశ్వరరావు. ఎస్. హరిబాబు, ఎ. వి. రమణరావు. సి హెచ్. నరసింగరావు. సి. నరసింహారావు. ఎం. బాల స్వామి.

సమష్టి నాయకత్వం అవసరం

చేక్ అబ్దుల్లా సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 6— సమష్టి నాయకత్వం పెంపొందించవలసిన అవసరం గురించి రాష్ట్రీయ నాయకులు చేక్ అబ్దుల్లా నేడు సూచించారు.

ప్రస్తుత పరిస్థితిలో ఒక్కడుగా ఏమీ చేయలేని స్థితి ఏర్పడింది అని ఆయన రిపోర్టర్ గిల్డులో ప్రసంగిస్తూ చెప్పారు.

గత ఎన్నికలలో ప్రధాని ప్రభావంతో విజయం సాధించి నప్పటికీ, దేశంలో దుస్థితి అదే రీతిలో కొనసాగుతోందని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ టిటో జపాన్ పర్యటన

జపాన్, ఫిబ్రవరి 7— సిరియాలో ఆరు రోజుల పర్యటనకు యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో మొన్న ఇక్కడకు వచ్చారు.

టోక్యో చంపటులు తకహాసాన్ విమాన స్థావరంలో ప్రెసిడెంట్ హారిసి, ఇతర ఉన్నతోద్యోగులు స్వాగతం చెప్పారు.

ప్రథమ శ్రేణి అధికారుల వేతనాల హెచ్చింపు

పే కమిషన్ సిఫార్సులు పరిశీలించిన కేంద్ర మంత్రుల బృందం స్థూలాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— ఐ.ఎ.ఎస్. అధికారులకు, ఇతర ప్రథమ శ్రేణి అధికారుల మధ్య వేతనాల స్కేళ్ళలో సమానత వుండాలన్న కోరికనుఅంగీకరించకపోయినప్పటికి ప్రస్తుతం పూర్తిగా త్యాగం తగించడానికి బదులుగా ప్రథమశ్రేణి అధికారులకు పదం పెంచి సూచిత వేతన సంఘం సిఫార్సుల కంటె హెచ్చుగా వెలనాలు ప్రభుత్వం ఇవ్వవచ్చు.

మంత్రుల సమావేశంలో ఈ విషయం స్థూలాభిప్రాయం వచ్చినట్టు తెలుస్తున్నది.

90 నిమిషాలపాటు జరిగిన సమావేశంలో ప్రథమ శ్రేణి అధికారులు వేతనాల విషయంలో వేతనాల సంఘం సిఫార్సులను ఎరిపేశారు.

ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షత వహించారు.

పార్శ్వలలోని వ్యక్తి

శివసేన సంస్థాపకుడు

బాల్ ఠాకరే

దాంతిలోంచి ప్రాంతీయ వాంఛలవేరం లేకపోలేదు. కాని, ప్రాంతీయ సంకుచితత్వానికి మారుపేరు శివసేన.

"మహారాష్ట్ర మహారాష్ట్రులకే" అన్నది. దీని ఫలితం బొంబాయిలో ఉద్యోగాలు చేసుకొంటున్న దక్షిణాదివారిపై ఈ సంస్థ పిడిగుద్దులుగా దాడులు చేస్తున్నది. అక్కడి దక్షిణాది ఉద్యోగులు ప్రస్తుతం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు.

ఈ శివసేన పలంటిస్తు పైర్యంతో జట్టుజట్టుగా ప్రయాణిస్తూ వుంటారు. ప్రయాణీకులను "మీకు మరాఠీ రమ్మదా" అని అడుగుతారు. వచ్చునని వారు మరాఠీలో ఏవాటు చెబితే పలికిపిస్తారు. లేకపోతే, వారిని అవహేళన చేస్తారు; అవమానిస్తారు; వారిని మార్గమధ్యంలో దింపివేసి దింపివేస్తారు. వారిపై కొట్టిన సందర్భాలు కూడా అనేకం.

మరాఠీ వచ్చునని ప్రయాణీకులు జవాబు చెప్పినా, అనుమానం తగిలితే శివసేన వలంటీర్లు వారిని పేరు అడుగుతారు. అది మరాఠీ పేరుగా కనిపించకపోయినా, వారి పరిస్థితి అంతే.

శివసేన కార్యకలాపాలు క్రమంగా ఇండియా ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి కూడా తలబొప్పిగా పరిణమించాయి.

బొంబాయి ప్రదేశీయులపై "కక్షణం"గా తయారైన ఈ శివసేన సంస్థాపకుడు బాలాసాహెబ్ ఠాకరే. తమ పంస బలాన్ని నిరూపించడానికి ఈయన దౌర్జన్య పద్ధతులను కూడా వినియోగిస్తుంటారు. వ్యక్తిగా రచయితగా దీని తన్ను ప్రారంభించిన ఈయన సంపాదకుడు. ఆనాగరిక విధానాలను దిగజారడం విధానకరం.

బాల్ ఠాకరే వ్యంగ్య చిత్రకారుడుగా జీవితాన్ని ప్రారంభించాడు. దాదాపు లక్ష ప్రతులు ప్రచురుగల మరాఠీ వారపత్రిక "మార్మిక్"కు ఆయన సంపాదకుడు. ప్రచురణకర్త. పదహారు సంవత్సరాల వయస్సులోనే ఆయన తదుపరి స్వప్న చెప్పి. "ఫ్రీ ప్రెస్ జర్నల్"లో వ్యంగ్య చిత్రకారుడుగా చేరాడు. "న్యూస్ డే" పత్రికలో వ్యంగ్య చిత్రకారుడుగా పనిచేస్తున్నప్పుడే ఆయనకు ఆ పత్రికలోని దక్షిణాదివారికో అభిప్రాయభేదాలు పొడమాయి. అవి దాడిదాక్కులపట్ల విద్వేషంగా మారాయి. అప్పుడే ఆయన "మా రాష్ట్రం వచ్చి మమ్మల్ని దోచుకుంటున్నదు మీ పనితనాలు చూడండి!" అని దక్షిణాది వారిని హెచ్చరించాడట. కొందరు వ్యక్తులతో ఆయనకు వచ్చిన తగాయిదా మొత్తం దక్షిణాదివారిపట్ల విద్వేషంగా మారడం విధాకరం. ఆ తరువాత ఆయన శివసేనను స్థాపించాడు. అప్పటి నుంచి దాక్షిణాత్యులపై ఈ సంస్థ ఆగడాలకు హద్దు లేదు.

చీటికిమాటికి బొంబాయి బంద్ జరిపించడం ఈ సంస్థకు అలవాటు; ఆ సందర్భంలో దక్షిణాదివారిపై అత్యాచారాలు చేయడం కూడా దానికి పరిపాటి. జాతీయ సమైక్యానికే విస్మరిపోటుగా పరిణమించిన ఈ సంస్థ కార్యకలాపాలను వెంటనే అరికట్టకపోతే, దేశ భవిష్యత్తుకే అది చేటు తేగలదు.

—టి

విజయవాడ పోలీసు రెస్ట్‌హౌస్ విశేషాలు

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన పట్టణాలలో విజయవాడ ఒకటి. ఇక్కడికి తరచుగా ఏదో పనిమీద ఉన్నత పోలీసు అధికారులు వస్తూవుంటారు. అలా వచ్చే పోలీసు అధికారులు వుండడానికి తగిన విశ్రాంతిమందిరం లేదు. నాన్-గెజిటెడ్ పోలీసు అధికారులు వచ్చినప్పుడు వారికి వసతిసమస్య మర

వర్గీకృత ప్రకటనలు

పెండలు నోటీసు

Roc No 29/74 A1

దివి తాలూకా లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పబ్లిక్ హెల్త్ ఎస్టాబ్లిషుమెంటుకి 1973-74 సం॥నకు యూనిఫారము సరియు పాదరక్షలు సప్లయిచేయుటకు పదవ పంచాయితీ కార్యనిర్వాహక అధికారిగారిచే ది 15-2-1974వ తేదీ గం॥ 2-30 నుండి సీలు పెండ్లు స్వీకరింపబడును. స్వీకరింపబడిన పెండ్లు అదేరోజు సాయంత్రము గం॥ 2-45 కి॥ లకు హాజరుగావున్న పెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా అన్ని వివరములు ఆఫీసు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. 1973-74 సం॥ పబ్లిక్ హెల్త్ సిబ్బందికి యిన్నీ కాకిటలు సప్లయిచేయుట
   చెల్లింపవలసిన డిపాజిట్టు రు 30/-
2. 1973-74 సం॥నకు ఏ హెచ్ సిబ్బందికి పాదరక్షలు సప్లయిచేయుట
   చెల్లింపవలసిన డిపాజిట్టు రు 10/-

(సం) షేక్ జాన్‌అహ్మద్,
కార్యనిర్వాహక అధికారి
లక్ష్మీపురం
1-2-74

పిటిషన్ నోటీసు

హైదరాబాద్‌లోని హైకోర్టులో
(అర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్)
కంపెనీ పిటిషన్ నెం 1 1974

శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, వెంకటరాయపురం తణుకు, పశ్చిమ గోదావరి —పిటిషనర్ జిల్లా (ఎ పి.)

1956 కంపెనీల చట్టంలో 17వ సెక్షన్ కింద అప్లికేషనుకు పెయిరాంతరము మార్చిందిన పిటిషనర్ 17-1-1974 న ఒక పిటిషన్ సమర్పించడమైనది. పదవ పిటిషన్ 1974 మార్చి ఒకటవ తేదీన కంపెనీ జడ్జి ముందు విచారణకు నిర్ణయించబడినది. ఈ పిటిషన్‌ను బలపరచదలిచినవారు పైన పేర్కొనబడిన తేదీకి రెండు రోజులు ముందుగా తానుగాని, తన తరపు న్యాయవాదిగాని వంతకం చేసిన తన అభ్యర్థనను తెలిపే నోటీసును పిటిషనర్ అడ్రస్‌కు పంపుకోవాలి - పిటిషన్‌కు వ్యతిరేకించదలచిన పక్షంలో అందుకుగల కారణాలను, లేదా తన అఫిడవిట్ నకలును అట్టి నోటీసుతోపాటు అందచేయవలెను ఈ పిటిషన్ నకలు ఎవరైనా కావాలను కుంటే తగిన మొత్తాన్ని చెల్లించి దిగువ వకీలుకు వ్రాసి పంపగలరు.

హైదరాబాద్ వకీ(కె శ్రీనివాసమూర్తి)
తేది 4-2-1974 పిటిషనర్‌తరపు అడ్వకేట్
చిరునామా
3-5-1001/15, నారాయణగూడ,
హైదరాబాద్-500029

ముఖ్య ప్రకటన

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, నూజివీడు.

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తుల మరియు సంపద) మార్కెట్ల చట్టము 1966లోని సెక్షన్ 7 (1) ప్రకారము అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, నూజివీడు యొక్క నోటిఫైడ్ ఏరియా (నూజివీడు, తిరువూరు తాలూకాలు)లో పదవ చట్టము క్రింద ఎక్కటించిన వ్యవసాయోత్పత్తులు ఎవరు పండించి వ్యాపారం అనగా కొని, అమ్మి విల్వచేయు కొటాపేయు, కూరింగ్ ప్రెసింగ్ మరియు ప్రోసెసింగ్ చేయు వరకుండరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ నూజివీడు ఆఫీసులో చిట్టీతదునుములు ది 31-3-1974వ తేదీ లోపున చెల్లించి 1974-75 సంవత్సరమునకు లైసెన్సులు పొందవలయును. అట్లు లైసెన్సు పొందక యే వ్యాపారము చేయరాదు ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తుల, ఎకు సంపద) మార్కెట్ రూల్సు 1967 లోని నిబంధన 50 కు సవరించి 1-4-1974 నుండి 15-4-1974 వరకు నూట్కి రు 10 లు తదుపరి 15 రోజుల వరకు అనగా 30-4-1974 వరకు నూట్కి రు 25 లు ఆలస్యపు రుసుమునకు గురి కాగలదు మరియు పదవ చట్టములోని 23 వ సెక్షన్ ప్రకారము రు 500-00 లు వరకు జరిమానాకు పాత్రులు కాగలరు.

పెన పేర్కొనబడిన రాష్ట్ర ఫ్రీయిడ్ ఏరియాలో ట్రోకరుగా, కాంట్రాక్టు లేక బ్రోకరింగ్ ఎజెంటుగా, చేస్తూన్ మానేగా, కాటాదారుగా, కొలదారుగా సర్వేయర్‌గా, లాటీ ఓనరుగా, దండి యజమానిగా హమాలీగా వ్యవహరించు వారు కూడ ది 31-3-1974 లోపున అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ నూజివీడు వారి లోలోని సెక్షన్ 22 (1)లో నిర్ణయించిన రుసుములు చెల్లించి లైసెన్సు పొందవలయును. అట్లు లైసెన్సు పొందకుండ వ్యవహరించువారు చెల్లించవలసిన లైసెన్సు ఫీజులో సగము అదనపు రుసుము నకు గురికాగలరు. మరియు పైన తెలిపిన 41 ప్రకారము రు. 500-00 లు వరకు జరిమానాకు పాత్రులు కాగలరు.

చెల్లింపవలసిన ఫీజులు, అదనపు ఫీజు రసుములు మార్కెట్ కమిటీ ఆఫీసు, నూజివీడునుండి గాని ప్రాంతి ఆఫీసులు నూజివీడు, తిరువూరులో ఉన్న మేనేజర్ వెజ్జరుండిగారి ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును.

ఇట్లు,
(సం) ఆర్. వెంకటేశ్వరరావు
సూపరింటెండెంటు సెక్రటరీ
నూజివీడు
6-2-1974

విశాఖ జిల్లా మాగాణి, మెట్ట భూములపై శిస్తు రెమిషన్

ముఖ్యమంత్రికి 11మంది శాసనసభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 7— విశాఖ పట్నం జిల్లాలో మెట్ట మాగాణి భూములకు రెమిషన్ యివ్వాలని కోరుతూ ఆ జిల్లా శాసన సభ్యులు 11 మంది ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు ఒక వినతి పత్రం సమర్పించారు.

జిల్లాలో బరు అడుగు ఎకరాలు మాగాణి, అంతకన్నా ఎక్కువ మెటవుంది. గత దశాబ్దంగా జిల్లా కరువుకు గురవుతున్నదని వారు పేర్కొన్నారు.

శిస్తు వసూళ్ళలో రెవిన్యూ అధికారుల అనుచిత ప్రవర్తనను అదుపుచేయాలని వారు కోరారు.

శాసనసభ్యులు శ్రీయుతులు కె అప్పుడు దొర, కె.వి.ఎస్. పద్మనాభరాజు, ఆర్.ఎస్.డి. కె ఎస్. ఎస్. సూర్యనారాయణరాజు, టి. సూర్యనారాయణ, జి. కృష్ణనాయుడు, వి. రామన్నపడాలు, పి.వి. రమణ, వి పాల పెర్లి, ఎ. అప్పన్నదొర, పి. సాంబమూర్తి రాజు, కె.కె వి. సత్యనారాయణరాజు వినతి పత్రంలో సంతకాలు చేశారు.

వినతి పత్రం కాపీలను ఉపముఖ్య మంత్రికి, ఆర్థిక మంత్రికి కూడా అందజేశారు.

విద్యుత్ శాఖ మంత్రికి శ్రీ కె. అప్పుడుదొర విజ్ఞప్తి

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తాలూకాలోని 20 గ్రామాలు "లైన్ సర్వే పథకం" క్రింద, విద్యుదీకరణ చేయాలని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ కె అప్పుడు దొర మొన్న విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాంకు ఒక వినతిపత్రం సమర్పించారు.

ఎంతో వెనుకబడివున్న ప్రాంతంలో, వ్యవసాయాభివృద్ధికి కావలసిన నీరు వాడుకోవడానికి విద్యుత్ అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రయూనివర్సిటీ ప్రకటన

వాల్తేర్, ఫిబ్రవరి 7— వచ్చే ఎప్రిల్, మే ఘాసాలలో జరిగే పోస్టుగ్రాడ్యుయేట్ పార్టు సీ, డిప్లొమా పరీక్షలకు దరఖాస్తులు చెల్లించడానికి పరీక్ష దరఖాస్తులు పంపడానికి నిర్దేశించిన గడువును ఈ నెల 13 వ తేదీ వరకు పొడిగించినట్లు ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ ప్రకటించారు.

కృష్ణాజలాల తీర్పుపై రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7— కృష్ణానదీ జలాల తీర్పుపై ప్రభుత్వం తన స్టేటస్ లను వచ్చేమండు. అన్ని రాజకీయ పక్షాల నాయకులతో సమావేశం జరిపి, వారి అభిప్రాయాలను తీసుకోవాలని జనసంఘం నాయకుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎల్. ఎస్. రాజు నిన్న ఒక ప్రకటన చేశారు.

తీర్పు వచ్చి మాసం గడుస్తున్నా, ప్రభుత్వం తన స్టేటస్‌లను ప్రకటించక పోవడం విచారకరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొయధాన్యాల పెరసాగుబడి తగ్గుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 7 — 1973 డిసెంబరునాటికి రాబీ సీజన్‌లో రాష్ట్రం మొత్తంమీద కాయధాన్యాల పప్పుసాగుచేసిన భూముల విస్తీర్ణం 4,80,000 హెక్టార్లు, అంతకుముందు సంవత్సరం 4,67,000 హెక్టార్లలో సాగుచేశారు

ఇది అయిదు శాతం తగ్గుదలను సూచిస్తున్నది. ఈ వివరాలు 1973-74 సంవత్సరానికి ప్రభుత్వం సమర్పించిన ఒప్పందికలో పేర్కొన్నాయి.

రాష్ట్రంలో పొగాకు పంట విస్తీర్ణం స్వల్పంగా తగ్గుదల

హైదరాబాదు, ఫిబ్రవరి 7— కడచిన డిసెంబరు మాసాంతానికి రాష్ట్రంలో 2,12,000 హెక్టార్లలో పొగాకుపంట వేశారు. గత ఏడాది ఇదేకాలంలో 2,14,300 ఎకరాలలో ఈ పంటవేశారు. రాష్ట్రం మొత్తంమీద 25 శాతం విస్తీర్ణం తగ్గగా, ఖమ్మం జిల్లాలో ఈ పంట విస్తీర్ణంలో పెరుగుదల నమోదైంది.

గుంటూరులో బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 7— ఆంధ్ర రామకృష్ణా మెమోరియల్ గాల్లు మెమోరియల్ బ్యాడ్మింటన్ పోటీలు 20, 21, 22వ తేదీలలో గుంటూరులో జరుగుతాయి. పోటీలలో పాల్గొనదలచినవారు దరఖాస్తు పత్రాలను 15 వ తేదీలోగా పంపవలసిఉన్నది.

ఆంధ్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 7 — ఆంధ్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఇక్కడ అంబలపేటలోని పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి రెండవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుంది. శ్రీ టి. అప్పన్న సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

శ్రీకాశవాణి

శనివారం ఫిబ్రవరి 9

విజయవాడ

ఉ॥ 7.15 పాలవెల్లి. 8.20 కోపండూరి తిరుమలాచార్యులు వీణ. మా॥ 11-45 చిత్ర తరంగిణి. 1.30 దక్షిణసంగీతం. సా॥ 6-30 నారద. 8.00 యువవాణి. 8.30 కె. సువర్చలాదేవి. 9-20 మాదిరి మంగళం రామచంద్రన్: గాత్రం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 యామినీ పరమక్కి. 7.45 చిత్రసీమ. మా॥ 2-10 చిత్రసీమ సా॥6.30 గ్రామసీమలు. 7.15 ఇలా వారికి. 7.45 వార్తావాహిని. 8.00 మీరుకోరిన పాటలు. 9-15 కవితాస్రవంతి: హాసం: పద్మనాటిక. రచన: అరిపిరాల విశ్వం. 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం.

మద్రాస్—ఎ

ఉ॥ 6-25 ఎం. ఎస్. పసంతకుమారి. 7.45 ఎస్ ప్రేమ. ఎస్ ఆయి. మా॥ 12.04 ఎస్ ఎస్. సత్యమూర్తి: వీణ. 1-04 రాజలక్ష్మి శ్రీనివాసన్. 3.04 ఎ. సుబ్బయ్య: వీణ. సా॥ 5-04 ఎస్. ఎం. నారాయణన్: గాత్రం. 8.40 ఎస్. రంగనీ పేయు.

మద్రాస్—బి

ఉ॥ 7-45 హిందూస్థానీ సంగీతం. సా॥ 4.18 అబల విముడు. 6.30 రసమయి హాస్య కార్యక్రమం. 8-25 పయోనిధి: నిలయ విద్వాంసులు. 9.15 స్పాట్‌లైట్.

తిరుపతి సంగీత ఉత్సవాల ప్రసారం

విజయవాడ, ఫిబ్రవరి 7—తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర భజనరాజ ఉత్సవసంఘం ఆధ్వర్యాన కొనసాగే సంగీత కార్యక్రమాలను విజయవాడ ఆకాశవాణి కేంద్రం ఈ నెల 9 10 తేదీలలో ఉదయం 9-04 గంటల నుండి 10-30 గంటల వరకు 10. 17 తేదీలలో ఉదయం 9.04 గంటల నుండి 10-30 గంటల వరకు రాత్రి 8-40 గంటల నుండి 11.00 గంటల వరకు, 24వ తేదీన రాత్రి 8.45 గంటల నుండి 11-30 గంటల వరకు రికార్డు చేస్తుంది.



శనివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేయనున్న విజయవాడ పోలీస్ రెస్ట్ హౌస్

తిరుపతిలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 7— తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి డాక్టర్ డి. జగన్నాథరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. దేశంలో అంధత్వం నివారణకు డాక్టర్ శివారెడ్డి, తన బృందంతో దేశ పర్యటనకు పయనిస్తున్నట్లుగానే, ఇతర డాక్టర్లు కూడా శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వైద్యరంగానికి ఐదవ ప్రణాళికలో 706 కోట్లు కేటాయించారని, అందే ఒక్కొక్క వ్యక్తికి వైద్య చికిత్సకు మూడు రూపాయలు కేటాయింపు జరిగిందని ఆయన వివరించారు. ఇది చాల తక్కువని శ్రీ రెడ్డి పేర్కొంటూ పంచాల వైద్య కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేవస్థానం అధ్యక్షుడు శ్రీ అన్నారావు ప్రసంగిస్తూ అంధత్వం తొలగించడానికి ఎంత సొమ్మైనా దేవస్థానం వెచ్చిస్తుందన్నారు.

డాక్టర్ శివారెడ్డి అంధత్వానికి కారణాలను వివరించారు గత ఏడాది ఇక్కడి శిబిరంలో 1149 ఆపరేషన్లు జరిపినట్లుచెప్పారు.

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బారెడ్డి వందనసమర్పణచేశారు.

బియ్యం మిల్లుల తనిఖీకి జిల్లా కలెక్టర్ల సలహాలు

ముఖ్యమంత్రికి రైస్ మిల్లర్ల ప్రతినిధి వర్గం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7—సక్రమంగా ధాన్యసేకరణకు, ధరల నిలకడకు, ధాన్యం అక్రమంగా దాచివేయకుండా గట్టి నిఘా వేయడమే మార్గమని సూచిస్తూ రైస్‌మిల్లు ప్రతినిధులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళ రావుకు వినతిపత్రం సమర్పించారు.

మిల్లర్లు ఇటీవల ఇక్కడ సమావేశమై ఏర్పాటు చేసిన కమిటీ నిన్న శ్రీ జి. రోశయ్య నాయకత్వంలో ముఖ్యమంత్రిని కలుసుకుని వినతిపత్రం సమర్పించారు

బియ్యం మిల్లులను తనిఖీ చేయడానికి జిల్లా కలెక్టర్ల సలహాలను తీసుకోవాలని వినతి పత్రంలో వారు సూచించారు.

తమ వద్ద వున్న ధాన్యం, బియ్యం నిలవలపై బ్యాంకుల నుంచి ఉదారంగా అడ్వాన్సు సౌకర్యం కల్పించాలని, ఉప్పుడు బియ్యానికి క్వింటాల్‌కు రెండు రూపాయల వంతున ఇస్తున్న ప్రీమియంను బియ్యానికి కూడా వర్తింపచేయాలని వినతి పత్రంలో కోరారు.

ముఖ్యమంత్రి పదవు వెళ్ళిన ప్రతినిధి వర్గంలో 19 మంది సభ్యులున్నారు.

ధీమవరంలో అధికారుల సన్మానం

ధీమవరం, ఫిబ్రవరి 7 — సుమారు రెండు సంవత్సరాల క్రితం ఇక్కడకు బదిలీపైన వచ్చి విధి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం బంగారు పతకాన్ని పొంది గత రెండు నెలలుగా ఎ.డి.ఓ.గా పని చేస్తూ శ్రీకాకుళం స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా ప్రమోట్ అయిన శ్రీ పి. బి సుబ్బారావుకు, గత రెండు నెలల నుంచి ఇక్కడ తహశీల్దారుగా వుంటూ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా ప్రమోట్ అయిన శ్రీ నేదా వెంకట్రాయుడుకు సాయిక పాటుకి అడ్వొకేట్ బాబ్జీరావు మొన్న శ్రీతుల పరి నరసింహారావు, అధ్యక్షతన సన్మానించారు.

శ్రీ బొండాడ బంగార్రాజు, శ్రీ నందూరి గున్నేశ్వరరావు ముఖ్య అతిథులు నిడాయతీని ప్రశంసించారు. శ్రీ జె. సత్యనారాయణ రాజు వందన సమర్పణం చేశారు.

మంత్రి శ్రీ భాట్టం విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 7— నందిగామ పేద రూపాయల అభివృద్ధి చేసిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం విజయవాడ పట్టణ కాంగ్రెస్ సంఘానికి విరాళంగా యిచ్చినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మొన్న సాయంత్రం ఇక్కడి ప్రకటించారు.

శ్రీ నటరాజరామకృష్ణ నాట్యకళా సేవలు

రాజమండ్రి సన్మానసభలో ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 7—కూచు నాట్య కళ్ళంలో జరిపిన కృషిని, ఎదిరోధనలను అవారంగాతిసుకొని ఆంధ్రులకుకూడా ప్రత్యేక కమయిన నాట్యరీతి వున్నదని నిరూపించిన "భరత కళాప్రపూర్ణ" "నాట్యాచార్య" శ్రీ నటరాజ రామకృష్ణ అంధ్రులు గర్వించదగిన అత్యుత్తమ నాట్యాచార్యులని మొన్న ఇక్కడ దేవీ చౌకీలో శ్రీ వి. జయశంకర కళాపారతివారు శ్రీ నటరాజ రామకృష్ణకు జరిపిన సన్మాన సభను ప్రారంభిస్తూ సప్త భారతి గురుకుల వ్యవస్థాపకులు శ్రీ సిన్నీరు బుల్లెయ్య ప్రశంసించారు.

సభకు హితకారిణీ సమాజం ప్రెసిడెంటు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు అధ్యక్షత వహిస్తూ శ్రీ నటరాజ రామకృష్ణ నాట్య కళాభివృద్ధికి కొనసాగిస్తున్న కృషిని కొనియాడారు.

విజయశంకర కళా భారతి వ్యవస్థాపకులు శ్రీ వార్ని కేదారేశ్వరుడు స్వాగతం పలికారు. శ్రీ మేకపాటి సత్యనారాయణరెడ్డి సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీయుతులు చేబోలు చిన్నయ బ్రహ్మం, బహదేవ సూర్యప్రకాశరావు, తోస్కుల సూర్యనారాయణ, శ్రీ రామకృష్ణ నృత్యకళా విశిష్టతలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీ వి. రామవాణి శ్రీ రామకృష్ణ గురించి ఆంగ్లంలో తాము వ్రాసిన గేయాన్ని పఠించారు. శ్రీ పి. వి. రావు వందన సమర్పణం చేశారు.

శ్రీరామకృష్ణ శిష్యులు చిరంజీవి రమేష్ సుమారు కనకదుర్గ నృత్యావదర్శన జరిగినది.

వ్యాయామ కళాశాల

రాజమండ్రి ఫిబ్రవరి 7— తుమ్మలాపలోని భారతీయ వ్యాయామ కళాశాల అయిదవ వార్షికోత్సవం మొన్న ఇక్కడ జరిగినది. సభకు సబ్ కలెక్టర్ శ్రీ జి. నిరంజనరావు అధ్యక్షత వహించారు.

కళాశాల కార్యదర్శి శ్రీ యాళ్ళ సత్యనారాయణ స్వాగతం పలికారు. సహాయ కార్యదర్శి శ్రీ ఇమంది రామకృష్ణ నివేదికను సమర్పించారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. జి. శ్రీరాములు సభను ప్రారంభించారు. పెక్కుమంది ప్రముఖులు ప్రసంగించారు.

కరీర పోషణం హోటలో భారతీయ వ్యాయామ కళాశాలకు చెందిన శ్రీ జె. రామారావు "మినర్ గోదావరి" పైలట్‌ను కైవసం చేసుకున్నారు.

విద్యార్థుల సమ్మె

విశాఖపట్నం, ఫిబ్రవరి 7— స్థానిక ఎ. వి. ఎన్. కాలేజీ (వర్గము. సాయం కళాశాలలు) లోని సుమారు 400 మంది విద్యార్థులు, అన్ని డిగ్రీ తరగతుల ట్యూషన్ ఫీజును పెంపుకు 15 రూపాయల చొప్పున పెంచినందుకు నిరసనసూచకంగా సమ్మె చేస్తున్నారు.

"లేపాక్షి" టూరిస్టు బస్సు

విశాఖ జిల్లాలోని యాత్రా కేంద్రాలకు టూరిస్టులను తీసుకొనివెళ్ళడానికి రాష్ట్ర టూరిజం శాఖ ఇక్కడ ఏర్పాటుచేసిన లేపాక్షి మినీ టూరిస్టు బస్సు ఇటీవల దెబ్బతిన్నది. దానికి ఇంతవరకు మరమ్మతులు జరుగలేదు.

ఈ బస్సువల్ల టూరిజం శాఖకు నెలకు 1,000 రూపాయల ఆదాయం వచ్చేది.

పిఠాపురంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 7—ఇటీవల పిఠాపురం సర్కిల్ విద్యుత్ కిరాణా నాలుగవతరగతి ఉద్యోగుల సంఘం పునర్వ్యవస్థ సమావేశం విజయవాడ సర్కిల్ సెక్రటరీ శ్రీ ఎం. రామత్నం అధ్యక్షతన జరిగినది. పిఠాపురం సర్కిల్ సంఘం ఎన్నికల కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. బడేసాహెబ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. శంకర్, కార్యదర్శి శ్రీ హనుమ అధ్యక్షతన జరిగాయి.

పిఠాపురం సర్కిల్ కార్యవర్గంగా ఈ కింద వారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు: అధ్యక్షులు: శ్రీ ఇ. సుబ్బరావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఆర్. అప్పన్న, కార్యదర్శి: శ్రీ ఎం లక్ష్మణరావు సహ కార్యదర్శి: శ్రీ గంగరాజు, ఆర్థిక సంగ్రహకులు: శ్రీ ఎస్ రాంబాబు కోశాధికారి: శ్రీ టి. ఆనందరావు ఆఫీస్ సెక్రటరీ: శ్రీ ఎస్. రామ్

నిజాం షుగర్ మిల్లులో కన్స్ట్రక్షనరీ విభాగం

శాసనమండలిలో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— నిజాం చక్కెర కర్మాగారానికి చెందిన కన్స్ట్రక్షనరీ విభాగాన్ని వీలయినంత వరకు ప్రైవేటు రంగానికి విక్రయించకుండా ప్రభుత్వం చూస్తుందని పరిశ్రమలమంత్రి శ్రీ పి. జనారెడ్డి మొన్న శాసనమండలిలో హామీ ఇచ్చారు.

కన్స్ట్రక్షనరీవల్ల నష్టం వస్తున్న దృష్ట్యా ప్రైవేటుపరంగానికి విక్రయించాలని ఫ్యాక్టరీ పాలకవర్గం నిర్ణయించిందని మంత్రి తెలియజేశారు.

శ్రీ గుంటూరు దానయ్య ప్రభృతులు ఈ అంశంపై సభలో ప్రసంగిస్తూ, ప్రైవేటు రంగానికి విక్రయించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో మశూచి వ్యాధి

వైద్యశాఖ డైరెక్టరు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7—రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టరు ఒక ప్రకటనచేస్తూ, గత మూడేళ్ళుగా రాష్ట్రంలోని పెక్కు జిల్లాలలో మశూచి వ్యాధిలేనప్పటికీ, ఇటీవల రాష్ట్రాల నుంచి అది ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా సోకుతున్నదని తెలిపారు.

బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, యు. పి. రాష్ట్రాలలో మశూచి ప్రబలంగా ఉందని అది మన రాష్ట్రానికి కూడా చేరిందని ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో మశూచి వ్యాధి దిగుమతి అయినదని ఆయన తెలిపారు.

తప్పకచూడండి!
ప్రేమురాధ ప్రేమకలాపాలు!..
జీవన్ జిత్తులమారి పాటలు!..
బిందు మందులోశృంగారం!..
మదన్‌పురి మాయలు!..
పెట్టి ముల్లి యుద్ధాలు!
రాజన్ హన్సర్ రాక్షసపెండ్లి!
పండిన్ యొక్క పాడుపన్లు!
లేఖా లేబింగ్ లీనులు!
రంజిత్ రంజిత మనసు!
సుధీర్‌దత్ సుష్మిత్ మనసులు కలయక
A
ప్రాణజాయ
పర్ వచన్ కా జాయ
శ్రీబాలాజీ పిక్చర్స్ శ్రీమధుసూదన కంబైన్స్

రాష్ట్ర, కేంద్ర ఉద్యోగుల నగర భత్యంలో తేడాలు

తొలగించడం ప్రస్తుతం సాధ్యంకాదని మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నగరభత్యంలో వ్యత్యాసాన్ని తొలగించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. కాని ఆర్థిక ఇబ్బందులవల్ల అది ప్రస్తుతానికి సాధ్యంకాదు. ఇప్పుడు తొలగిస్తే ఎంతని పరిశీలించడం జరుగుతుంది" అని ఆర్థిక మంత్రి శ్రీ సూరత రాఘవేంద్రరెడ్డి మొన్న శాసనమండలిలో హామీ ఇచ్చారు.

శ్రీ వి. వి రాఘవాచారి, శ్రీ పి. రామబ్రహ్మం ప్రభృతులు లేవనెత్తిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానంగా పైవిధంగా చేశారు.

ఫిబ్రవరి నెలాఖరులోనే నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగులకు 18 శాతం మేరకు వేతనాలు పెంచి, కొన్ని లక్షల రూపాయలు అదనం వ్యయానికి దారితీసిన శ్రీ రాఘవాచారి సూచించారు.

శాసన మండలిలో 10 బిల్లుల ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్ర శాసనమండలి గతనెల 19 వ తేదీనుంచి ఫిబ్రవరి అయిదవ తేదీవరకు 57 గంటల 30 నిమిషాలు కూర్చుని ఏడు బిల్లులను ఆమోదించింది.

సమావేశంలో 57 ప్రశ్నల ప్రశ్నలకు, 17 స్వల్ప వ్యవధి ప్రశ్నలకు, 679 ఉప ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది

మంత్రులు 68 ఉపన్యాసాలు, సభ్యులు 942 ఉపన్యాసాలు గావించారు.

ఖనిజ రాయితీలో బాధుల ప్రస్తావన ఎం.ఎల్.ఎ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7—తుంగభద్రా నదీ తీరపు నుంచి రక్షించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించి, అన్ని గ్రామాలలో కాలువలు త్రవ్వించాలని కోరుతూ శాసన సభ్యులు శ్రీమతి ఎస్. పి. పద్మావతి మొన్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు విజ్ఞప్తి సమర్పించారు

శాలూకాలో, ముఖ్యంగా పంటలు దెబ్బతిన్న గ్రామాలలో కూడురు పనులు జరుపుతూ వారిని ఆదుకోవాలని ఆమె కోరారు. రెవిన్యూ అధికారులు, గ్రామస్థులనుంచి బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్నారని ఆమె తెలిపారు. వ్యవసాయ కార్మికులను ఆదుకోవడానికి కరవు పనులు చేపట్టాలని కూడా ఆమె కోరారు.

విశాఖపట్నంలో నిత్యావసర వస్తువుల కొటాల పెంపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7— పట్టణంలో చౌక డిపోలద్వారా సరఫరా చేసే నిత్యావసర వస్తువుల కోటాలను జిల్లా సరఫరాల అధికారి ఈ నెలలో పెంచారు.

"ఎ" తరగతి కార్డు హోల్డర్లకు అయిదు కిలోలపంచదార, అయిదుకిలోల గోధుమలు, ఒక కిలో రవ్వ ఇస్తారు

"బి" కార్డు వున్నవారికి 12 కిలోల బియ్యం, నాలుగు కిలోల పంచదార, నాలుగు కిలోల గోధుమలు, అరకిలో రవ్వ లభిస్తాయి.

"సి" కార్డు వున్నవారికి 15 కిలోల బియ్యం, ఒక కిలో ఉప్పు, రెండుకిలోల గోధుమలు ఇస్తారు. రవ్వ ఈ కార్డు వారికి ఇవ్వరు.

ఈ నెల ఎనిమిది నుంచి 27 వరకు పడుకులు ఇస్తారు

ఆంధ్ర యూనివర్సిటి
నోటిఫికేషన్

ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ ద్వారాగాని, జననాలను నమోదుచేసే రికార్డుద్వారాగాని తమ పుట్టినతేదీ ధృవపత్రాలను పాఠంతలేని మెట్రిక్యులేషన్ (EXEMPTION) ఎగ్జామినేషన్ కోరు అభ్యర్థులు ఇకముందు, మార్చబడిన విధానం ప్రకారం నమోదుచేసి ఈ క్రింది విధముగా చేయవలసివుండును.

డివ్యూటీ తహసీల్దార్ హోదాకు తగ్గకుండా అయా ప్రాంతముల రెవిన్యూ అధికారులనుంచి తీసుకున్న పుట్టినతేదీ ధృవీకరణ పత్రాలనుగాని, లేదా తండ్రి/తల్లి/సంరక్షకుడు, యూనివర్సిటీ అధికారి సమక్షమున చేయు డిక్లరేషన్‌గాని, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రములుగా పంపవలెను. పైన చెప్పబడినవి మాత్రమే జన్మదిన ధృవీకరణ పత్రములుగా అంగీకరించబడును.

సి హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

విజయవంతమైన 2 వ వారం
డాల్క్స్ బ్యూటీక్షన్
కప్పకప్ప
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీతం
తత్తుళ్ళు సిన్హా, సిరోజ్‌ఖాన్, రేఖా, పద్మాఖన్నా, రంజిత్, రెహమాన్, I. S. జోహార్, నటింపన..
శ్రీ వెంకట రమణా రంజీ
A

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్
(అజంతా గేటు ఎదురుగా) హైదరాబాద్‌లో

బీకేస్టాల్ ను సందర్శించండి

"బీకే" టీలు, సూటింగ్ లేదా షర్టింగ్ కొనుగోలుచేసి
పెద్ద నగదు బహుమతులను గెలుపొందండి

రవీంద్ర సంగీత విద్వాంసుడు శ్రీ ఘోష్ మృతి

కలకత్తా ఫిబ్రవరి 7 — రవీంద్ర సంగీత విద్వాంసుడు శ్రీ అనాథబంధూ ఘోష్ మిన్న మధ్యాహ్నం తమ 71 వ ఏట ఇక్కడి స్వగృహంలో మరణించారు. ఆయన గుడుపేసిన శ్రీ రవీంద్రనాథ్ టాగోర్‌కు. ఆయన సోదరుడు ద్విజేంద్ర నాథ్ అత్యంత ప్రసిద్ధులు. టాగోర్ సంగీతాన్ని సరళ పాటలను ఆయన శ్రీకృష్ణ పరి. ఆయనకు భార్య. ఇద్దరు కుమారులు మనవడు ప్రస్తుతం ఉన్నారు.

పెట్రోల్ వినియోగదేశాలకు ఇరాన్ షా హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 7 — పెట్రోలు వినియోగించే దేశాలు పెట్రోల్ ఉత్పత్తి దేశాల్ని వదిలి తీసుకొని రావడానికి ప్రయత్నిస్తే ఆదేశాలను మరింత తక్కువ పెట్రోల్ అందజేయని ఇరాన్ రాజు హెచ్చరించాడు.

"లండన్ డెయిలీ టెలిగ్రాఫ్" జూనాథ్ విలేకరితో మాట్లాడుతూ "పెట్రోల్ ధరలను హెచ్చించాలని పెట్రోల్ ఉత్పత్తిచేసే దేశాలు గైకొన్న నిర్ణయాన్ని సమర్థించాడు.

నేడే విడుదల!
విజయవాడ: పద్మావతి
తిరుపతి: మినీప్రతాప్
కడప: లక్ష్మీరంగ
రాజమండ్రి: అప్సర
రేపే విడుదల!
వైజాగ్: మనోరమ
ఆశాపరేఖ్ ధర్మేంద్ర లాల్ ఖురియాల్ హెలెన్

ఎవరు హీరోనో ఎవరు విలన్లో! శత్రుఘ్న సిన్హా... సునీల్‌దత్ పోటీపడి నటించిన భారీ చిత్రం!

పూరా

సుల్తాన్ అహ్మద్ సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

పూర్ణ

3—2—74 నుండి విజయవాడ — శ్రీ వెంకటేశ్వర

అఖండ విజయం 5 వ వారం

సవాల్... చెక్కుచెదరకుండా బ్రహ్మాండంగా నడుస్తున్న చిత్రం!.....

విజయవాడ వైజాగ్ గుంటూరు: శ్రీ వేంకటేశ్వరా A/C
పూర్ణా థియేటర్ రంగ్‌మహల్

నిర్మాత, దర్శకుడు: నవీన్ నిశ్చల్
సంగీతం: R.D.బర్మన్

యాదోంకీ బారాత్

ఈస్ట్‌మన్ కలర్

అంధ్ర: రామకృష్ణా ఫిలింస్ రిలీజ్: శ్రీ బాలాజీ పిక్చర్స్

నేడే విడుదల!
ఉదయం ఆటతో!
గుంటూరు... నాజ్ థియేటర్
వైజాగ్ .... జగదాంబ
రాజమండ్రి... అశోక్

కవితేశ్వర్ ఫిలింస్ వారి

కహానీ కిస్‌కీ

ఈస్ట్‌మన్ కలర్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

ధర్మేంద్ర
రేఖా
అజిత్
సులోచన
జయశ్రీ.T
రాజేంద్రనాథ్
నటించిన

వసుంధర పిక్చర్స్ లిమిటెడ్
రిలీజ్: వసుంధర కంబైన్స్ (ఆంధ్ర)

విజయవాడ — శ్రీ వెంకటేశ్వర (ఎ సి.) లో 15—2—74 నుండి ఉదయం ఆటలో ప్రారంభం!

ఫిబ్రవరి 15 విడుదల!
ఉదయం ఆటతో!

శ్రీ బాలాజీ చిత్ర

ఖైదీ బాబాయ్

ఈస్ట్‌మన్

దర్శకత్వం: టి.కృష్ణ M.A., టి.బాబుతన్‌నాథ్, జె.లక్ష్మణరావు
నిర్మాతలు
సంగీతం: కె.వి.మహాదేవన్

LAKSHMI PUBS

లక్ష్మీ ఫిలింస్

సీడెడ్ రిలీజ్ రైట్స్: ఆనంద్ పిక్చర్స్, కర్నూలు

7 వ వారం

సాహిత్య రంగానికి... సినిమా రంగానికి.. మధ్య వారధి వేసిన చిత్రం!

కృష్ణ సమర్పించు
విజయకృష్ణ ఫిలింస్

మీనా

శ్రీకన్నే: దర్శకత్వం: విజయనిర్మల
నిర్మాతలు: పి.వి.రమణయ్య, జి.పి.మల్లయ్య
సంగీతం: రమేష్ నాయుడు
శ్రీ ఫిలింస్

భర్తతో జంటగా కన్నకలలను
వంటరిగా విలిచి విజం చేసింది!
ఒక మహిళ అనురాగానికి
మహత్తర త్యాగానికి
మరపురాని రూప కల్పన!

జెమిని సమర్పించు
కమనీయ కథా చిత్రం!

5 వ వారం

కన్నవారి కలలు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత-దర్శకుడు: యస్.యస్.బాలన్
సంగీతం: విజయకుమార్
మాటలు: రాజశ్రీ కె.వి.కృష్ణమూర్తి

అదనంగా చేర్చబడిన ఈ ఆకర్షణ చూడండి! అవకాశము జారవిడువకండి! కలర్‌లో అద్భుతమైన పాప్యులర్ ఫిలిం

ఆలీబాబా & 40 దొంగలు

రెండు రీళ్ళు చూపబడును.

మీరు లోగడ ఎప్పుడూ చూచివుండరేదు

Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.